శుక్రవారం 23-08-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 433 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616

email: mundadugu111@gmail.com



వాగ్దానాల అమలుపై సమాధానం లేదు

మిగతా 2లో



భర్త నుంచి నెలకు రూ.6 లక్షల భరణం డిమాండ్

మిగతా 2లో



మహిళల నేరాలపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు రావాలి

మిగతా 3లో



చట్టసభల్లోనూ మహిళ నిందితులు

మిగతా 4లో

## విదేశీ విధానంలో భారత్‌లో మార్పు..

- అన్ని దేశాలతోనూ సన్నిహిత సంబంధాలు
- పోలాండ్ పర్యటనలో ప్రధాని మోడీ



ముందడుగు జాతీయం:

కొన్ని దశాబ్ధాలుగా .. అన్ని దేశాలకు దూరంగా ఉండాలన్న రీతిలో భారత విదేశాంగ విధానం ఉండేదని, కానీ ఇప్పుడు విదేశీ విధానంలో 180 డిగ్రీల మార్పు వచ్చిందని భారత ప్రధాని మోడీ అన్నారు. ప్రధాని మోడీ పోలాండ్ పర్యటనలో ఉన్నారు. నాలుగు దశాబ్ధాల తర్వాత భారతీయ ప్రధాని ఆ దేశానికి వెళ్లారు. 1979లో చివరిసారి ఆనాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఆ దేశంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితి మారిందని, అన్ని దేశాలతోనూ సన్నిహిత సంబంధాలను కలిగి ఉండడమే భారతీయ విధానమని ప్రధాని మోడీ వెల్లడించారు. నేటి భారత్ ప్రతి ఒక్కరితోనూ కనెక్ట్ కావాలని చూస్తోందన్నారు. ప్రతి ఒక్కరికీ లాభం చేకూరాలని భారత్ ఆలోచిస్తోందన్నారు. భారత్‌ను విశ్వబంధుగా ప్రపంచ దేశాలు గౌరవిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం వార్సాలో ఉన్న ఆయన.. రైలు మార్గం ద్వారా ఉక్రెయిన్ వెళ్లే అవకాశాలు ఉన్నాయి. అక్కడ ఆయన జెలెన్‌స్కీని కలుసుకుంటారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో నేలపై పడుకున్న

### సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్

ముందడుగు జాతీయం:

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ప్రభుత్వ ఆస్పత్రిలో తనకు జరిగిన ఓ అనుభవాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఫ్లోర్‌పై ఓసారి నిద్రపోయినట్లు ఆయన వెల్లడించారు. తమ బంధువు ఒకరిని ఆసుపత్రిలో చేర్పించినపుడు.. ప్రభుత్వ ఆసుపత్రి నేలపై పడుకున్నట్లు సీజే చంద్రచూడ్ తెలిపారు. డాక్టర్లు 36 గంటల పాటు నిర్వరామంగా పనిచేసిన సందర్భాలను ప్రత్యక్షంగా చూసినట్లు సీజే తెలిపారు. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ రేప్, హత్య కేసులో విచారణ జరుగుతున్న సమయంలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. నిరసన ప్రదర్శన చేపడుతున్న డాక్టర్లు తక్షణమే విధుల్లో

మిగతా 2లో

## దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులు

- అదానీ వ్యవహారాన్ని బయటపెట్టిన రాహుల్ గాంధీ
- ఈడీ కార్యాలయం ఎదుట ధర్నాలో రేవంత్‌రెడ్డి




ముందడుగు తెలంగాణ:

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో బయటపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా

మిగతా 2లో

## రైతుల సమస్యలపై బహుళ కమిటీ

### తాత్కాలిక సమస్యలను ఆ కమిటీకి తెలపాలి

పంజాబ్, హరియాణా ప్రభుత్వాలకు సూచించిన సుప్రీంకోర్టు

ముందడుగు ఢిల్లీ:

రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం హరియాణాలోని అంబాలా సమీపంలోని శంభూ సరిహద్దు వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను వారం రోజుల్లోగా తొలగించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలుచేస్తూ హరియాణా ప్రభుత్వం సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం రైతుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు బహుళ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. రైతులు

మిగతా 2లో



ముందడుగు
శుక్రవారం, 23-08-2024, హైదరాబాద్

# వాగ్దానాల అమలుపై సమాధానం లేదు

## ▪ రూ.2లక్షల రుణమాఫీ చేసేదాకా వదిలిపెట్టం
## ▪ చేవెళ్ల ఆందోళన కార్యక్రమంలో కేటీఆర్

ముందడుగు తెలంగాణ:



రుణమాఫీపై తెలంగాణ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలో కేటిఆర్ మాట్లాడుతూ "రూ.2లక్షల వరకు రుణమాఫీకి రూ.49వేల కోట్లు అవుతాయని సీఎంకు బ్యాంకర్లు చెప్పారు. మంత్రివర్గంలో దీనికి రూ.31వేల కోట్లు అని పేర్కొంటూ తీర్మానం చేశారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు రుణమాఫీకి రూ.26వేల కోట్లు కేటాయించారు. వందశాతం రైతుల రుణాలు మాఫీ చేసినట్లు సీఎం చెబుతున్నారు. ఆయన సొంతూరు కొండారెడ్డిపల్లెలో వందశాతం జరిగినట్లు నిరూపించాలని సవాల్ విసిరితే సమాధానం లేదు. ఆరు గ్యారంటీలు, ప్రజలకు ఇచ్చిన ఇతర వాగ్దానాల అమలుపై సమాధానం చెప్పే సత్తా లేదు. అసెంబ్లీలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నిస్తే ఆమెను అవమానించారు.

బిఆర్ఎస్ హయాంలో లేని సాంకేతిక సమస్యలు ఇప్పుడెందుకు వస్తున్నాయి. రైతులు ఓట్లేసింది కాంగ్రెస్ నాయకులకు.. బ్యాంకు, వ్యవసాయాధికారులకు కాదు. రుణమాఫీ విషయంలో ఊరుకుంటే రైతుభరోసా అప్పుడు కూడా మోసం చేస్తారు. రైతులు కాంగ్రెస్ నేతల వెంటపడి నిలదీయాలి. ఇది తొలి అడుగు మాత్రమే. రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేసేదాకా వదిలిపెట్టం" అని కేటీఆర్ అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నేలపై పడుకున్న

(మొదటిపేజీ తరువాయి)

చేరాలని సుప్రీం ధర్మాసనం కోరింది. విధుల్లో చేరిన డాక్టర్లకు ఉద్యోగ రక్షణ కల్పించేందుకు కోర్టు హామీ ఇస్తుందని సీజే తెలిపారు. ఒకవేళ డాక్టర్లు విధుల్లో చేరుకుంటే, అప్పుడు ఎలా ప్రజా ఆరోగ్య వ్యవస్థ పనిచేస్తుందని చంద్రచూడ్ ప్రశ్నించారు. సుప్రీం త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారిస్తున్నది. డీవై చంద్రచూడ్‌తో పాటు ఆ బెంచ్‌లో జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రా ఉన్నారు. ట్రైనీ డాక్టర్ మృతదేహానికి ఎప్పుడు పోస్టుమార్ట్ చేశారని, కచ్చితమైన సమయం చెప్పాలని జస్టిస్ పర్దివాలా ప్రశ్నించారు.

# దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులు

(మొదటిపేజీ తరువాయి)

దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సీఎం పాల్గొని మాట్లాడారు. "దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులున్నాయి. 16 మంది ప్రధానులు చేసిన అప్పల కంటే నరేంద్ర మోడీ రెండింతలు ఎక్కువ చేశారు. మోదీ తన పరివారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. దేశాన్ని మోడీ, అమిత్‌షా, అదానీ, అంబానీ చెరబట్టారు. సెబీ ఛైర్‌పర్సన్ అక్రమాలపై విచారణ జరపాలి. వర్సిటీలు, ప్రాజెక్టులను మొదలుపెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ. ఇందిరా గాంధీ భూసంస్కరణలు ప్రవేశపెట్టి బలహీనవర్గాలకు భూములు పంచారు. రాజీవ్‌గాంధీ తెచ్చిన సాంకేతిక విప్లవం వల్లే ఐటీ అభివృద్ధి సాధ్యమైంది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉంది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# రైతుల సమస్యలపై బహుళ కమిటీ


(మొదటిపేజీ తరువాయి)

ఎదుర్కొంటున్న తాత్కాలిక సమస్యలను ఆ కమిటీకి తెలపాలని పంజాబ్, హరియాణా ప్రభుత్వాలను కోరింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈమేరకు తెలిపింది.

ఆగస్టు 12న అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు నిరసన తెలుపుతున్న రైతులతో తాము సమావేశం నిర్వహించామని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకు తెలియజేసింది. జాతీయరహదారిపై ఏర్పాటుచేసిన బారికేడ్లను పాక్షికంగా తొలగించేందుకు అంగీకరించినట్లు వివరించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైతు ఉద్యమం సందర్భంగా 'చలో ఢిల్లీ'ని అడ్డుకునేందుకు రాష్ట్రప్రభుత్వం బారికేడ్లను ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. అయితే వాటిని వారంలోగా తొలగించాలని పంజాబ్-హరియాణా హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ హరియాణా ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది.

# వాట్సప్‌లో కొత్తగా మరో ఫీచర్

## వాయిస్ మెసేజ్ టెక్ట్స్ రూపంలో



ముందడుగు టెక్నాలజీ:

వాట్సప్ కొత్తగా మరో ఫీచర్ తీసుకొచ్చింది. మెసేజింగ్ అనుభవాన్ని మరింత సులభతరం చేస్తూ వాయిస్ ట్రాన్‌స్క్రిప్షన్ ఫీచర్‌ను ఆండ్రాయిడ్ యూజర్లకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఫీచర్‌తో మనకొచ్చే వాయిస్ మెసేజ్ టెక్ట్స్ రూపంలో కనిపిస్తుంది. ఆడియో సందేశం వినలేని సందర్భాల్లో, అవతలి వ్యక్తి పంపించిన సందేశాన్ని టెక్ట్స్ రూపంలో రాసుకోవాల్సిన సందర్భంలో ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది. ప్రస్తుతానికి ఇంగ్లిష్, హిందీతో పాటు స్పానిష్, పోర్చుగీసు, రష్యన్ భాషలకు కొత్త ఫీచర్ సపోర్ట్ చేస్తుంది. ఈ ఫీచర్ యాక్టివేట్ చేయడానికి వాట్సప్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి చాట్స్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి. అక్కడ ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చుంటే ట్రాన్‌స్క్రిప్షన్ ఆఫ్/ ఆన్ అనే ఆప్షన్లు కనిపిస్తాయి. ఒకసారి యాక్టివేట్ చేసుకున్నాక వచ్చిన వాయిస్‌నోట్స్‌ను అక్షర రూపంలోకి మార్చుకోవడానికి దాని కిందే ఓ ఆప్షన్ కనిపిస్తుంది. ఆండ్రాయిడ్ ఫోన్లలో కొందరికి ఈ ఫీచర్ అందుబాటులోకి రాగా.. త్వరలో అందరూ వినియోగించడానికి వీలవుతుంది. వాట్సప్ వెబ్ వెర్షన్‌లో ఈ ఆప్షన్ కనిపించదు.



# భర్త నుంచి నెలకు రూ.6 లక్షల భరణం డిమాండ్

## మహిళపై మండిపడ్డ న్యాయమూర్తి

ముందడుగు కర్ణాటక:

తన భర్త నుంచి నెలకు రూ.6 లక్షలకుపైగా భరణం కావాలని భార్య డిమాండ్ చేసింది. దీంతో న్యాయమూర్తి ఆ మహిళపై మండిపడ్డారు. కుటుంబ బాధ్యతలు లేని ఒంటరి మహిళకు అంత ఖర్చులు అవసరమా అని ప్రశ్నించారు. ఖర్చుల కోసం ఆమె సంపాదించుకోవాలి తప్ప భర్త కాదని అన్నారు. డిమాండ్లను సవరించకపోతే పిటిషన్ కొట్టివేస్తామని హెచ్చరించారు. రాధ మునుకుంట్ల అనే మహిళ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. హిందూ వివాహ చట్టం 1955లోని సెక్షన్ 24 ప్రకారం భర్త నుంచి నెలకు రూ.6,16,300 భరణం డిమాండ్ చేసింది. ఆగస్ట్ 20న కోర్టులో విచారణ సందర్భంగా తన డిమాండ్లను సమర్థించుకునేందుకు ఆ మహిళ ప్రయత్నించింది. రాధ నెలవారీ ఖర్చుల వివరాలను ఆమె తరపు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. దుస్తులు, షూ, బ్యాంగిల్స్, ఇతర ఉపకరణాల కోసం నెలకు రూ.15,000, ఆహారం కోసం నెలకు రూ. 60,000, మోకాళ్ల నొప్పులు, ఫిజియోథెరపీ, వైద్య ఖర్చుల కోసం నెలకు రూ.4 నుంచి రూ.5 లక్షలు ఇప్పించాలని కోర్టును కోరింది. 'సెక్షన్ 24 ఉద్దేశం అది కాదు. భార్యతో వివాదం ఉన్న భర్తకు శిక్ష కాదు' అని వ్యాఖ్యానించారు. సహేతుకమైన మొత్తంతో రావాలని న్యాయమూర్తి సూచించారు. లేనిపక్షంలో ఆ మహిళ పిటిషన్‌ను కొట్టివేస్తామని హెచ్చరించారు.

# ఆందోళనలు విరమించిన ఎయిమ్స్ వైద్యులు

## సుప్రీం కోర్టు ఇచ్చిన హామీతో నిర్ణయం

ముందడుగు పశ్చిమబెంగాల్:

పశ్చిమబెంగాల్ కోల్‌కతా వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని కోరుతూ ఢిల్లీ ఎయిమ్స్, ఆర్ఎంఎల్‌తోపాటు ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. 11 రోజులుగా కొనసాగుతున్న ఈ ఆందోళనలు విరమిస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ ప్రకటించింది. సుప్రీం కోర్టు ఇచ్చిన హామీ, ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ ఘటనను నిరసిస్తూ గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న వైద్యులు తక్షణమే విధుల్లో చేరాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. వైద్యులు పనిచేయకపోతే ప్రజారోగ్య వ్యవస్థ ఎలా నడుస్తుందని ప్రశ్నించిన ధర్మాసనం.. ఆందోళనల కారణంగా పేదలు నష్టపోకూడదని వ్యాఖ్యానించింది. వెంటనే విధుల్లో చేరాలని.. ఆందోళనలు చేపట్టిన వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూస్తామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలోనే ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు ఆందోళనలు విరమించారు.

ముందడుగు
శుక్రవారం, 23-08-2024, హైదరాబాద్

## భారత్ బెంజ్ హెవీ-డ్యూటీ రిజిడ్ ట్రక్కులు భారతదేశంలో విడుదల



ముందడుగు హైదరాబాద్:
డైమ్లెర్ ట్రక్ ఏజీ ("డైమ్లెర్ ట్రక్") పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ భారత్‌బెంజ్ నుంచి సరికొత్త శ్రేణి హెవీ డ్యూటీ రిజిడ్ ట్రక్కులను భారత మార్కెట్లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. అత్యుత్తమ విశ్వసనీయతను అందించేలా తయారు చేసిన నూతన శ్రేణి రిజిడ్‌లు సరికొత్త భారత్ బెంజ్ బిఎస్ఎల్వీ స్టేజ్ 6.7-లీటర్ డీజిల్ ఇంజిన్‌ను కలిగి ఉంటాయి.

వీటి విడుదల సందర్భంలో డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ ప్రెసిడెంట్ మరియు చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శ్రీరామ్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ, "మా సరికొత్త భారత్‌బెంజ్ రిజిడ్స్ పరిచయంతో, భారత దేశంలో రవాణా రంగం అభివృద్ధి చెందుతున్న అవసరాలకు మద్దతు ఇచ్చేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఈ ట్రక్కులు కేవలం సాధనాలుగా మాత్రమే కాదు, లాజిస్టిక్స్ మరియు రవాణాకు సంబంధించిన డైనమిక్ ప్రపంచాన్ని సమర్థవంతంగా నావిగేట్ చేసేందుకు తయారు చేసిన విశ్వసనీయ భాగస్వాములు అన్నారు.

## ఢిల్లీ విమానాశ్రయంలో ఓ వ్యక్తికి గుండెపోటు

### సీపీఆర్ చేసి కాపాడిన సీఐఎస్ఎఫ్ జవాన్లు

ముందడుగు ఢిల్లీ
దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓ వ్యక్తి ఉన్నచోటే గుండెపోటుతో కుప్పకూలాడు. సకాలంలో సీపీఆర్ చేసి సీఐఎస్ఎఫ్ జవాన్లు ప్రాణదాతలుగా నిలిచారు. గుండెపోటుకు గురైన ఆ ప్రయాణికుడికి కార్డియో పల్మనరీ రిసస్కిటేషన్(సీపీఆర్) ప్రక్రియతో కాపాడి ప్రశంసలు అందుకొంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. అర్షిద్ అయూబ్ అనే వ్యక్తి మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో శ్రీనగర్ వెళ్లేందుకు దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో టెర్మినల్ 2 వద్ద లగేజీ ట్రాలీ పట్టుకొని అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. దీంతో వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అక్కడికి హుటాహుటిన చేరుకొని అతడికి సకాలంలో సీపీఆర్ చేశారు. అనంతరం



మెరుగైన చికిత్స కోసం సఫ్దర్‌జంగ్ ఆస్పత్రికి తరలించారు.

ఆ వ్యక్తి ఇండిగో విమానంలో శ్రీనగర్‌కు వెళ్లేందుకు వచ్చాడని సీఐఎస్ఎఫ్ అధికార ప్రతినిధి తెలిపారు. హ్యాండ్ ట్రాలీ స్టాండ్ వద్ద అకస్మాత్తుగా కుప్పకూలిపోవడంతో.. అక్కడే ఉన్న ఇద్దరు సీఐఎస్ఎఫ్ జవాన్లు తక్షణమే స్పందించారన్నారు. వీరిలో ఒక జవాన్ సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారని తెలిపారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తతతో పాటు సత్వరం చర్యలు తీసుకోవడం వల్ల ఓ విలువైన ప్రాణాన్ని నిలబెట్టగలిగారని అభినందించారు.

## కాజీపేట, వరంగల్ మీదుగా సప్త జ్యోతిర్లింగాల యాత్ర

### ఐఆర్ సిటిసి జోనల్ ఇంచార్జ్ డిఎస్ జిపి కిషోర్

ముందడుగు వరంగల్:
కాజీపేట, వరంగల్ రైల్వే స్టేషన్ల మీదుగా ఐఆర్ సిటిసి ద్వారా అయోధ్య, కాశీ, పూరీ, గయా, ప్రయాగ్ రాజ్, కోణార్క్, సారనాథ్ తదితర పుణ్యక్షేత్రాలను మరియు ఏడు జ్యోతిర్లింగాలను దర్శించుకునే విధంగా టూర్ ప్యాకేజీని ప్రవేశపెట్టినట్లు ఐఆర్ సిటిసి జోనల్ ఇంచార్జ్ డిఎస్ జిపి కిషోర్ తెలిపారు. అయోధ్య, కాశీ యాత్ర సెప్టెంబర్ 1వ తేదీన సికింద్రబాద్ నుండి ప్రారంభమై అదే నెల 10 తేదిన ముగుస్తుందని అని తెలిపారు. ఈ యాత్ర ట్రైన్ లో నాన్ ఏసీ క్లాస్ 16820, 3ఏసీ క్లాస్ 26680, 2ఏసీ క్లాస్ 34950 కి టికెట్ల అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అలాగే ఏడు జ్యోతిర్లింగాలను దర్శించుకునే మరొక యాత్ర సెప్టెంబర్ 14 వ తేదీన విజయవాడ నుండి ప్రారంభమై అదే నెల 25వ తేదీ వరకు సాగుతుందని తెలిపారు. యాత్ర మొత్తం 11 రాత్రులు 12 పగలు ఉంటుందన్నారు. ఈ యాత్రలు ప్రత్యేకమైన భారత్ గౌరవ్ అనే టూరిస్ట్ ట్రైన్ ద్వారా జరుగుతుందన్నారు. ఈ యాత్రలు విజయవాడ, మధిర, ఖమ్మం, డోర్నకల్, మహబూబాద్, వరంగల్, కాజీపేట, జనగాం ,భువనగిరి, సికింద్రాబాద్, నిజామాబాద్, నాందేడ్, పూర్ణ స్టేషన్ల మీదుగా సాగుతుందని తెలిపారు.
యాత్రలో భాగంగా ఉజ్జయినిలో గల మహేశ్వర మరియు ఓంకారేశ్వర జ్యోతిర్లింగములు, ద్వారకలో గల నాగేశ్వర జ్యోతిర్లింగం, సోమనాథ్ లో గల సోమనాథ జ్యోతిర్లింగం, పూణేలో గల భీమశంకర జ్యోతిర్లింగం, నాసిక్ లోని త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం, ఔరంగాబాద్ లోని గృశ్నేశ్వర జ్యోతిర్లింగం మరియు తదితర పుణ్యక్షేత్రాలను దర్శిస్తామన్నారు. ఈ యాత్ర రైలులో నాన్ ఏసీ క్లాస్ 20590, 3ఏసీ క్లాస్ 33015, 2Ac 43355 టికెట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.
ఇందులో హోటల్ రూములు, భోజనం, రోడ్డు రవాణా, ప్రయాణబీమా, టూర్ ఎస్కార్ట్స్ మరియు సీసీ కెమెరాలతో కూడిన సెక్యూరిటీతో ప్రయాణం సాగుతుందని తెలిపారు. టికెట్ బుకింగ్ కోసం 8287932229, 9287932228, 9281030712, 9281030711, 9281030749 సెల్ నెంబర్లను సంప్రదించాలని ఇతర పూర్తి వివరాలకు www.Irctctourism.com వెబ్ సైట్ చూడాలని ఆయన తెలిపారు.

## మహిళల నేరాలపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు రావాలి

- 15 రోజుల్లోనే విచారణ చేసి శిక్షలు విధించాలి
- ప్రధాని మోడీకి మమతా బెనర్జీ లేఖ

ముందడుగు పశ్చిమబెంగాల్:
దేశంలో నిత్యం మహిళలపై జరుగుతున్న అకృత్యాలు, అత్యాచారాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి.. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణముల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ లేఖ రాశారు. మహిళపై తీవ్రమైన నేరాలకు పాల్పడేవారిపై వేగంగా, కఠిన చర్యలు తీసుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని దీదీ సూచించారు. ఇలాంటి కేసులకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి.. 15 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి శిక్షలు విధించాలని కోరారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఉన్న ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో విధుల్లో ఉన్న ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగిన ఘటన దేశవ్యాప్తంగా పెను సంచలనంగా మారిన వేళ.. ప్రధాని మోడీకి మమతా బెనర్జీ లేఖ రాయడం తీవ్ర ప్రాధాన్యం సంతరించుకుంది. దేశంలో నిత్యం దాదాపు 90 లైంగిక దాడుల కేసులు నమోదవడం ప్రజల్లో తీవ్ర



భయోత్పాతం కలిగిస్తోందని ప్రధానికి రాసిన లేఖలో మమతా బెనర్జీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని.. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అలపన్ బందోపాధ్యాయ్ గురువారం వెల్లడించారు. దేశవ్యాప్తంగా మహిళలపై పెరుగుతున్న అరాచకాలు సమాజంలో విశ్వాసాన్ని, మనస్సాక్షిని ప్రభావితం చేస్తున్నాయని ప్రధానికి రాసిన లేఖలో దీదీ పేర్కొన్నారు. మహిళలు ఈ సమాజంలో భద్రత, నమ్మకంతో జీవించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని ఆ లేఖలో మమతా బెనర్జీ ప్రస్తావించారు. ఇలాంటి అరాచకాలకు చరమగీతం పాడేందుకు చర్యలు తీసుకోవడం మన కర్తవ్యమని తెలిపారు. ఇలాంటి అత్యంత హేయమైన నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వం ఒక కఠిన చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.

ముందడుగు
శుక్రవారం, 23-08-2024, హైదరాబాద్

## ఆర్జీ కర్ మాజీ ప్రిన్సిపల్‌కు

# లై డిటెక్టర్ పరీక్ష

### సీబీఐ విజ్ఞప్తికి ప్రత్యేక కోర్టు అనుమతి




ముందడుగు పశ్చిమబెంగాల్: పశ్చిమబెంగాల్ కోల్‌కతా వైద్య విద్యార్థిని కేసులో విచారణ చేస్తోన్న సీబీఐ.. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ తీరుపై దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఆయనతో పాటు ఈ కేసుతో సంబంధమున్న నలుగురు వైద్యులకు పాలీగ్రాఫ్ టెస్టు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సీబీఐ చేసిన విజ్ఞప్తిని కోల్‌కతాలోని ప్రత్యేక కోర్టు అనుమతించింది. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థినిపై అత్యాచార, హత్య ఘటన చోటుచేసుకున్న రోజు డ్యూటీలో ఉన్న సందీప్ ఘోష్‌తోపాటు మరో నలుగురు వైద్యులను సీబీఐ విచారిస్తోంది. ఈ సమయంలో సందీప్ ఘోష్ పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆయనకు లై-డిటెక్టర్ పరీక్ష నిర్వహించాలని సీబీఐ నిర్ణయించింది. ఇందులో భాగంగానే న్యాయస్థానం అనుమతి పొందిన కేంద్ర దర్యాప్తు సంస్థ.. వీరికి లై డిటెక్టర్ పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది.



## నటుడు విజయ్ పార్టీ జెండా ఆవిష్కరణ

చెన్నై: తమిళ సినీ నటుడు విజయ్ ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ తమిళగ వేట్రి కళగం (టీవీకే) జెండాను గురువారం ఆవిష్కరించారు. పనైయూర్‌లోని పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. జెండా పైన, కింద జేగురు (మెరూన్) రంగు, మధ్యలో పసుపు రంగు ఉన్నాయి. మధ్యలో రెండు ఏనుగులు, వాటి మధ్యలో వాగాయ్ పువ్వు ఉంది. వాగాయ్ అంటే తమిళంలో విజయం అని అర్థం. విజయ్ మాట్లాడుతూ, టీవీకే పార్టీ జెండా వెనుక చారిత్రక ప్రాధాన్యం ఉందని, రాష్ట్ర స్థాయి సమావేశంలో దాని గురించి వివరిస్తానని చెప్పారు. తాను దీనిని జెండాగా భావించడం లేదని, తమిళనాడు భావి తరాల విజయకేతనంగా భావిస్తున్నానని తెలిపారు. విజయ్ పార్టీతో తమిళ రాజకీయాల్లో నూతన అధ్యాయం ప్రారంభమైంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు 2026లో జరుగుతాయి.



# చట్టసభల్లోనూ మహిళ నిందితులు

- మహిళల నేరాల్లో 151 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు...
- ఏపీ నుంచి 21 మందిపై కేసులు
- ఎక్కువ మంది పశ్చిమబెంగాల్ రాష్ట్రమే

ముందడుగు ప్రత్యేకం: దేశవ్యాప్తంగా మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో చట్టసభలలో 151 మంది ప్రస్తుత ఎంపీలు, ఎమ్మెల్యేలు మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులను ఎదుర్కొంటున్నారు. వీరిలో ఏకంగా 16 మంది సభ్యులపై అత్యాచార కేసులు నమోదయ్యాయి. ఈ విషయాలను అసోషియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిపార్ట్స్(ఏడీఆర్) బట్టబయలు చేసింది. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మహిళలపై నేరాలకు పాల్పడిన చట్టసభలోని సభ్యుల గురించి ఆరా తీసింది.

### పశ్చిమ బెంగాల్ మొదటి స్థానం

మహిళలపై దాడులకు పాల్పడిన చట్టసభ సభ్యులలో బీజేపీకి చెందిన వారే ఎక్కువమంది ఉండటం గమనార్హం. ఈ 151 మందిలో 54 మంది బీజేపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉంటే 24 మందితో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. ఇక రాష్ట్రాల వారీగా చూస్తే 25 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఇక్కడ కూడా పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో నిలవగా 21 మందితో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది. 17 మందితో ఒడిశా మూడవ స్థానంలో నిలిచింది.

### నేరం రుజువైతే యావజ్జీవ కారాగార శిక్ష

2019 నుంచి 2024 మధ్య ఎన్నికల కమిషన్‌కు ఎంపీలు, ఎమ్మెల్యేలు సమర్పించిన 4,809 అఫిడవిట్లలో 4,693ను విశ్లేషించి ఈ నివేదిక రూపొందించినట్లు ఏడీఆర్ సంస్థ వెల్లడించింది. మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులను ఎదుర్కొంటున్న 151 మందిలో 16 మంది ఎంపీలు, 135 మంది ఎమ్మెల్యేలు ఉన్నట్లు తెలిపింది. అత్యాచార ఘటనలలో 16 మందిలో ఇద్దరు సిట్టింగ్ ఎంపిలు, 14 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నట్లు ఏడీఆర్ వెల్లడించింది. వీరిపై ఐపిసిలోని 376 సెక్షన్ నమోదైంది. ఈ నేరం రుజువైతే వీరికి గరిష్ఠ స్థాయిలో 10 సంవత్సరాల జైలు శిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్ష పడే అవకాశం ఉంది.

ముందడుగు
శుక్రవారం, 23-08-2024, హైదరాబాద్

# ఓరి మాయలోడా..



తేజస్ కంచర్ల హీరోగా గ్రామీణ నేపథ్యంలో రూపొందిస్తున్న ప్రేమకథా చిత్రం 'ఉరుకు పటేల'. వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 13న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల ఈ సినిమా నుంచి 'ఓరి మాయలోడా..' అనే లిరికల్ సాంగ్‌ను అగ్ర కథానాయిక శ్రీలీల విడుదల చేసింది. ప్రవీణ్ లక్కరాజ్ సంగీతాన్నందించిన ఈ పాటను శ్రీనివాసమౌళి రాశారు. స్ఫూర్తి జితేందర్ ఆలపించారు. పల్లెటూరి యువకుడి ప్రేమలో పడిన పట్నం అమ్మాయి తన మనసులోని ప్రేమను వ్యక్తం చేసే సందర్భంలో వచ్చే పాట ఇదని, గ్రామీణ అందాలను ఆవిష్కరించే విజువల్స్‌తో ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు.

# సోషల్‌మీడియాలో రికార్డులు సృష్టిస్తున్న తమన్నా ఐటెంసాంగ్



అగ్ర కథానాయికలు సైతం ఐటెమ్‌సాంగ్స్‌లో నర్తించడం ఇప్పుడు మామూలైపోయింది. వారి పాటలతో సినిమాకు కావాల్సినంత ప్రచారం వస్తుండటం, సదరు గీతాలు ప్రత్యేకాకర్షణగా నిలుస్తుండటంతో టాప్ హీరోయిన్స్ ఐటెంసాంగ్స్‌లో నటించడానికి ఏమాత్రం సంకోచించడం లేదు. తాజాగా హిందీ చిత్రం 'స్త్రీ-2'లో 'ఆజ్ కి రాత్' అంటూ అగ్ర నాయిక తమన్నా చేసిన ఐటెంసాంగ్ సోషల్‌మీడియాలో రికార్డులు సృష్టిస్తున్నది. ఈ స్పెషల్‌సాంగ్ సినిమాకు చాలా ప్లస్ అయిందని అంటున్నారు. ఈ పాటకు సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో ఇప్పటికే పదకొండుకోట్ల వ్యూస్ లభించాయి. ఇటీవలకాలంలో ఓ ఐటెంసాంగ్‌కు లభించిన అత్యధిక వీక్షణలు ఇవేనని చెబుతున్నారు. ఐదు నిమిషాల నిడివిగల ఈ పాటకు తమన్నా రెండుకోట్లు పారితోషికం తీసుకుందని, ఇది కూడా ఓ రికార్డని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఈ పాటలో తమన్నా వేసిన స్టెప్పులు చాలా పాపులర్ అయ్యాయి. రాజ్‌కుమార్ రావు, శ్రద్ధాకపూర్ జంటగా నటించిన 'స్త్రీ-2' ఈ నెల 15న విడుదలై భారీ వసూళ్లతో దూసుకుపోతున్నది.

# ఆ సీన్స్ పొయెటిక్‌గా ఉంటాయి!

తొలినాళ్లలో విడుదలైన సవ్యసాచి, మిస్టర్ మజ్ను చిత్రాలు పెద్దగా ఆడకపోయినా.. 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది నిధి అగర్వాల్. కౌంట్ కంటే కంటెంట్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ జాగ్రత్తగా సినిమాలు చేస్తున్నది ఈ అందాలనిధి. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో ఉన్న సినిమాలు సామాన్యమైనవి కావు. వాటిలో ఒకటి పవన్‌కల్యాణ్ 'హరిహరవీరమల్లు' కాగా, రెండోది ప్రభాస్ 'రాజా సాబ్'.

ఇద్దరు సూపర్‌స్టార్లతో ఒకేటైమ్‌లో జతకట్టి అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నది నిధి అగర్వాల్. ఇటీవల ముంబయ్‌లో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో తన సినిమాల గురించి మాట్లాడింది నిధి. ' పవన్ సార్ 'హరిహరవీరమల్లు'లో రాజుల కాలంనాటి పాత్ర చేస్తున్నా.

ఇందులో నా పాత్ర గమ్మత్తుగా, రొమాంటిక్‌గా ఉంటుంది. పవన్‌సార్, నేనూ కలిసి నటించిన సన్నివేశాలు పొయెటిక్‌గా ఉంటాయి. ఓల్డ్ క్లాసిక్స్ చూసిన ఫీల్ కలుగుతుంది. అలాగే.. ప్రభాస్ 'రాజా సాబ్'లో కూడా భిన్నమైన పాత్ర చేస్తున్నాను. ఈ తరహా సినిమా చేయడం ప్రభాస్‌తో పాటు నాకూ కొత్తే. ఏదేమైనా ఇద్దరు సూపర్‌స్టార్లతో కలిసి నటిస్తుండటం చాలా ఆనందంగా ఉంది' అంటూ చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.

